విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 5 నవంబర్ 2024 పేజీలు :5 వెల : 2.00


## మూసీ వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# పాదయాత్ర




**మన వార్త** మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ–బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడుస్తూ అక్కడి కాలుష్యం పరిస్థితిని ప్రజలకు వివరించనున్నారు. మూసీ పునరుజ్జీవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందు కోసం ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ తో కూడా పలువురు ప్రజాప్రతినిధులతో కూడిన బృందాన్నిసియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది. తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది.. హైదరాబాద్‌లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని పలుమార్లు సీఎం చెప్పారు.

## ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ఆందోళన



**మన వార్త** నకిలీ పురుగు మందులతో పంట నష్టపోయినట్లు రైతులు ఆరోపిస్తూ షాప్ ముందు ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముద్గం యుగంధర్ రెండు ఎకరాల మిరప తోట సాగు చేశాడు. తోటకు సంబంధించిన పురుగు మందులను నల్లబెల్లి మండల కేంద్రంలోని ఖాజామైనుద్దీన్ ఫెర్టిలైజర్ షాపులో కొనుగోలు చేసి తోటకు పిచికారి చేశారు. పిచికారి చేసిన అనంతరం వారం రోజుల లోపు రెండు ఎకరాల తోట మొత్తం ఎండు దశకు రావడంతో రైతు ఆందోళన చెందుతూ%ా% సదరు షాప్ యజమాని సంప్రదించారు. షాప్ యజమాని హైమద్ తోటను పరిశీలించి సంబంధిత కంపెనీ ప్రతినిధులను రప్పించి రైతుకు న్యాయం చేస్తామని తెలిపినట్లు బాధిత రైతు తెలిపారు. గత 15 రోజుల నుంచి రేపు, మాపు అంటూ దాటవేసి ధోరణి చేస్తుండడంతో సోమవారం షాప్ లో ఉన్న హైమద్ కాళ్లపై పడి న్యాయం చేయాలని వేడుకున్నారు. అయినప్పటికీ షాప్ యజమాని స్పందించకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ఈ కేసు సీఐ దృష్టిలో ఉందని, సీఐ కార్యాలయానికి వెళ్లినట్లయితే తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలపడంతో రైతులు ఆందోళన విరమించి సీఐ కార్యాలయానికి వెళ్లారు. రైతులు సీఐ కార్యాలయానికి వెళ్తున్నారని షాప్ యాజమాని హైమద్ ను సీఐ కార్యాలయానికి వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించినట్లు ఎస్సై తెలిపారు.

## టపాసుల డబ్బాపై కూర్చోబెట్టి మంట పెట్టారు

## పందెంలో కుర్రోడి ప్రాణమే పోయింది




**మన వార్త** టపాసుల పందెంలో గెలిస్తే ఆటో కొనిస్తామని చెప్పి.. ఒక యువకుడి ప్రాణాలు తీశారు. ఈ ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. కోననకుంటెకు చెందిన కొందరు యువకులు.. స్నేహితుడైన శబరీష్(32)తో టపాసుల పందెం కాశారు. ఇంతకూ పందెం ఏంటంటే.. ఒక స్టీల్ డబ్బా కింద కొన్ని టపాసులు ఉంచుతారు.. ఆ డబ్బాపై వ్యక్తి కూర్చోవాలి.. అతను కూర్చున్న అనంతరం టపాసులు వెలిగిస్తారు.. వాటిని తట్టుకొని నిలబడితే బహుమతిగా ఆటో.. ఇదీ పందెం.పోటీకి సరేనన్న శబరీష్.. స్నేహితులు చెప్పినట్టుగా డబ్బాపై కూర్చున్నాడు. అనంతరం వారు టపాసులను వెలిగించగా అవి భారీ శబ్దంతో పేలాయి. ఆ పేలుడుకు అతను గాలిలోకి ఎగిరి కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. పేలుడు ధాటికి మృతుని ప్రైవేట్ భాగాలు పూర్తిగా కాలిపోయాయి. అందుకు సంబంధించిన దృశ్యాలు సమీపంలో ఉన్న సీసీటీవీలో రికార్డు అయ్యాయి.

## తెలంగాణలోని మాజీ సర్పంచులకు

# మంత్రి పొన్నం గుడ్ న్యూస్




**మన వార్త** గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్‌చాట్ లో భాగంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరి బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో మాజీ సర్పంచుల గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయిన వారే మద్దతుగా ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సర్పంచుల బకాయిలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందని, పొలిటికల్ పార్టీల ట్రాప్?లో పడొద్దని ఆయన సూచించారు. రాష్ట్రంలో సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరమా లేదని, సర్పంచులకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసని, ఓపిక పడితే మార్చి నెలాఖరు లోగా బకాయిలు చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కిషన్ రెడ్డి తమను ప్రశ్నించే ముందు గత పదేండ్ల నుంచి చేసిందేంటో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం పర్యాటక మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పది ఏళ్ల నుంచి చేసిందేంటో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని మంత్రి పొన్నం సూటిగా ప్రశ్నించారు. అమర వీరుల స్థూపం దగ్గర చర్చకు రావాలని సవాల్ విసిరారు. కిషన్ రెడ్డికి తెలంగాణ డి ఎన్ ఏ లేదని, డి ఎన్ ఏ ఉంటే తెలంగాణకు ఏమైనా చేసేవారని విమర్శించారు. వరద నష్టం నివేదిక కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్?కు నివేదించామని, పది వేల కోట్ల నష్టానికి 400 వందల కోట్లు ఇచ్చారని పొన్నం వివరించారు. మూసీ పరివాహక ప్రాంతాలకు బీఆర్ఎస్ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక వెళతామని, బాధితులకు న్యాయం చేస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

## రోడ్లపై చెత్త వేస్తున్న 88 మందికి ఫైన్




**మన వార్త** రోడ్లపై చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న వారికి జీహెచ్ఎంసీ అధికారులు జరిమానా విధిస్తున్నారు. గత ఐదు రోజుల్లో 88 మందికి రూ. 2,17,000 ఫైన్లు వేశారు. రోడ్లపై చెత్త, కన్ స్ట్రక్షన్ అండ్ డిమాలిష్(సీ అండ్ డీ) వ్యర్థాలు వేస్తున్న వారికి సర్కిల్ స్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, సాలివేస్ట్ మేనేజ్ మెంట్ డీఈఈలు ఈ జరిమానాలు వేస్తున్నారు. గత నెల26న కాప్రా సర్కిల్‌లో 25 మందికి రూ. 26,500, చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో నలుగురికి రూ. 8500, ఫలక్ నుమా సర్కిల్‌లో ఒకరికి రూ. 500, రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఒకరికి రూ. 10 వేలు, గోషామహల్‌లో ఐదుగురికి రూ. 11 వేలు, శేరిలింగంపల్లిలో నలుగురికి రూ. 4 వేలు చందానగర్‌లో ఇద్దరికి రూ. 2 వేలు, అల్వాల్‌లో ఒకరికి రూ. వెయ్యి, అంబర్ పేట్‌లో నలుగురికి రూ. 53 వేలు, సికింద్రాబాద్‌లో 8 మందికి రూ. 8 వేలు జరిమానాలు విధించారు. గత నెల 27న మూసాపేట్ సర్కిల్‌లో ఒకరికి రూ. 10 వేలు ఫైన్ వేయగా, 28న చాంద్రాయణగుట్టలో 8 మందికి రూ. 12 వేలు, చందానగర్‌లో ఒకరికి రూ. వెయ్యి ఫైన్?వేశారు. 29న చంద్రాయణగుట్టలో 8 మందికి రూ. 25 వేలు ఫైన్లు వేయగా, అదేరోజు అంబర్ పేట్‌లో 5 గురికి రూ. 7వేలు ఫైన్ వేశారు. 30న అంబర్ పేట్‌లో ఐదుగురికి రూ. 35 వేలు, ఈ నెల 1న అంబర్ పేట్ సర్కిల్‌లో ఐదుగురికి రూ. 2500 జరిమానా వేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పటాన్‌చెరుకు 'మెట్రో' వరం



**మన వార్త** ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడ అయిన పటాన్‌చెరుకు మెట్రో రైలు రాక కోసం ప్రజలు ఎదురు చూశారని, వారి కల నెరవేరిందని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. పటాన్ చెరు డివిజన్‌లో బీజేపీ శ్రేణులు నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ప్రయత్నాలు జరిగినప్పటికీ, తాను ఎంపీగా పోటీ చేస్తున్న సమయంలో అమీన్‌పూర్‌లో మెట్రో కోసం ఫ్లెక్సీలు పెట్టారని తెలిపారు. పటాన్‌చెరు వరకూ 14.5 కిలో మీటర్లు త్వరలోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంతో మౌలిక వసతుల కోసం పక్కాగా పనిచేస్తామని వివరించారు. బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి సంగారెడ్డి వరకూ నిర్మించే ఆరు లేన్ల జాతీయ రహదారిని ప్రారంభించేందుకు జనవరిలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి రానున్నట్లు పేర్కొన్నారు. మౌలిక వసతులు, అభివృద్ధితో అనేక రకాలుగా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు అవుతు ందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగసాని నరేష్, ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు



**జహీరాబాద్, నవంబర్ 4 (మన వార్త):** పెండింగు బిల్లులు చెల్లించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టిన తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గతంలో చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల బిల్లులు ఇంతవరకు ఇవ్వక పోవడంతో, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని, రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపు మేరకు జహీరాబాద్ ప్రాంతం నుండి తాజా మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరారు. అరెస్టు అయిన వారిలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ సర్పంచులు, నాయకులు చిన్నా రెడ్డి, విజయ్, అబ్రహం, కరణ్ రాజ్, జగన్ మోహన్, రాజు, శెట్టి రాథోడ్, రమేష్, తుంకుంట రాజు, పర్వేజ్, తదితరులు ఉన్నారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచులను అరెస్టు చేయడం తగదని, పెండింగులో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తట్టు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**ఇల్లంతకుంట నవంబర్: 04 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో పెండింగు బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపు మేరకు ప్రాంతం నుండి చలో హైదరాబాద్ పోరు బాట కార్యక్రమాన్ని చేపట్టిన తాజా మాజీ సర్పంచులను. పోలీసులు అరెస్టు చేసి ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. గతంలో చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల బిల్లులు ఇంతవరకు ఇవ్వక పోవడంతో, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాము,మిము గ్రామ గ్రామాల ప్రథమ పౌరులుగా ఉన్న సర్పంచులను అరెస్టు చేయడం తగదని, పెండింగులో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఇల్లంతకుంట మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ. మండల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరదవెల్లిలో బోట్ సేవలు అందుబాటులోకి..

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి దత్తాత్రేయ స్వామి ఆలయ దర్శనం...**



**వేములవాడ, నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బోయినిపల్లి మండలం వరదవెల్లిలోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు బోట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బోయినిపల్లి మండలం వరదవెల్లి విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి స్థానిక గ్రామ దేవత పోచమ్మ తల్లిని సోమవారం దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి బోట్ సేవలను ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ తోపాటు స్వయంగా బోట్ లో వెళ్లి దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బోట్ సేవలు అందుబాటులోకి రావడంవల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. అందరూ దత్తాత్రేయ స్వామిని, దర్శించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ స్వామి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొనే అవకాశం లభించిందని పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న జార్జ్...



**-బికిడ్నీ బాధితునికి 10 వేల రూ.ఆర్థిక సాయం...**

**చందుర్తి నవంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** చందుర్తి మండల కేంద్రానికి చెందిన తోట రమేష్ అనే నిరుపేద రైతు కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రముఖ బిజినెస్ మాన్ న్యాత జార్జ్ స్పందించి రూ. 10 వేలు బాధిత కుటుంబానికి ప్రముఖ సీనియర్ జర్నలిస్టు అజ్జు భాయ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు.

## గార్లపాడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

మండలంలోని గార్లపాడు గ్రామాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలోపు మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం మండల సాధన సమితి నేతలు వెంకట్రామిరెడ్డి, దమాయపల్లి వెంకటేష్, జంగం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీహరి గౌడ్ తదితర నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి వెంటనే స్పందించి గార్లపాడు గ్రామాన్ని మండలం గా ప్రకటించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో గెలిచిన వెంబడే గార్లపాడు గ్రామాన్ని మండలం గా ప్రకటిస్తానని స్వయంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. గార్లపాడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ప్రజాకాంక్ష మేరకు గార్లపాడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రామకృష్ణారెడ్డి, రవి, కానాయపల్లి ధర్మారెడ్డి, చెన్నయ్య, మోహన్ గౌడ్, బుచ్చన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ మాట్లాడుతున్న మండల సాధన సమితి నేతలు

## గొడిశాల గ్రామం లో మెగా వైద్య శిబిరం...



**సైదాపూర్ నవంబర్ 4 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** సైదాపూర్ మండలంలోని గొడిశాల గ్రామంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ ఈసీజీ వంటి వాటికి వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గొడిశాల గ్రామం చుట్టూ ఉన్న నల్ల రాముల పల్లె, గుజ్జులపల్లె, ఎల్లంపల్లి, మరియు గొడిశాల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలకు వైద్యం చేపించుకొని మందులు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ మెడికల్ డాక్టర్. రాజ్ కుమార్, జనరల్ మేనేజర్ సుమన్ రావు వైద్య సిబ్బంది, మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ చింతలత కుమార్, కల్కోటి శ్యామ్, పోగు రమేష్, రాజేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన ,ఏదుల దేవయ్య మరియు పాత్రికేయులు కలీ%శ్% పాషా మరియు అలీం పాషా ,తల్లి మహమ్మద్ షఫీయా, మరణించగా, వారి కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐలవేని రాజేందర్, గొట్టం అంజయ్య,అంజత్ పాషా, అహ్మద్ షరీఫ్,మహేష్,శీలం విజయ్ యాదవ్ తదితరులు.

## సీ.సీ.ఐ. కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి నీ విక్రయించాలి

**-పత్తి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా బలపడాలి...**

**-పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**

**-హాజరైన జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్..**



**వేములవాడ, నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పత్తి రైతులు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి, సంకేపల్లి, కోనరావు పేట మండలం సుద్దాలలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ. పత్తి కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదన కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించవద్దని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల్ పార్క్ వద్దన్న గోదాములను పరిశీలించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. మిగతా రైతులకు కూడా సాంకేతిక సమస్యలతో రుణమాఫీ నిలిచిపోయిన వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12 శాతం తేమతో తమ పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి విక్రయించాలని పేర్కొన్నారు.ఎన్ని శాతం తో ఏమన్నా పత్తి క్వింటాల్ కు 7,521 రూపాయలు, అలాగే 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తికి, 7,200 నుంచి 7,445 మద్దతు ధరగా సీసీఐ నిర్ణయించిందని తెలిపారు. దీంతో రైతులకు తూకం విషయంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ఇల్లంతకుంట మండలంలో సిసిఐ ఆధ్వర్యంలో రెండు పత్తికొండ కేంద్రాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతులు రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4 (మనవార్త ప్రతినిధి)** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆదాలత్ నరేందర్, గౌరవాధ్యక్షులు వెంపటి ఉపేందర్,అధ్యక్షులు నునావత్ కిషన్, కార్యదర్శి ఎస్కే జానీ, ఉపాధ్యక్షులు బూర్ల కృష్ణ,ఏస్కె రహీం, సంయుక్త కార్యదర్శి గిరి,కార్యవర్గ సభ్యులు ముదిశెట్టి రామ్మూర్తి,నామాల నరసింహారావు,గోవింద భద్రం,వెంపటి వెంకటేశ్వర్లు,వడ్లకొండ శ్రీనివాస్,దిలీప్ కుమార్, స్వామి, చిట్టిబాబు,పని శేఖర్ రెడ్డి,అంజయ్య, సైదులు, రాంబాబు, నవీన్ కుమార్,హనుమంతు,సీతారామారావు,వెంకటేష్ తదితరులు ఎంపీ రవిచంద్రను సోమవారం సన్మానించారు.

## వేదాలు వల్లిస్తున్న హరీష్ రావు వ్యాఖ్యలతో నత్త కూడా నవ్వుతోంది



**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్...**

**గజ్వేల్ నవంబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)** 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన పాపాలన్నింటిని హరీష్ రావు కాంగ్రెస్ కు అంట గడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. మామ కెసిఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించని ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి పై వేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా, ఆ మంచి పనులను టిఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. అప్పుల పాలై కొంతమంది సర్పంచ్లు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సర్పంచుల బిల్లులు కెసిఆర్ చెల్లించలేదని, ఈ విషయం తాజా మాజీ సర్పంచులకు తెలియంది కాదని అన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని కెసిఆర్ తన హయాంలోటీచర్ల పదవీకాలం పెంచగా, ప్రస్తుతం వారు ఒక్కొక్కరుగా పదవి విరమణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ పాపం కూడా తమపై వెయ్యడం ద్వారా నత్త కూడా నవ్వుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానా దోచుకున్న కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవితలు పెద్దపెద్ద ఫా%శ్% హౌజ్ లు కట్టుకోగా, ఉద్యమ కాలంలో డొక్కు స్కూటర్, ప్లాస్టిక్ చెప్పులతో తిరిగిన హరీష్ రావు తన భార్య శ్రీనిజ పేరిట పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ ఘనకార్యంతో రాష్ట్ర%శ్% అప్పుల పాలు కాగా, ప్రస్తుతం ఆ అప్పులు తీర్చడానికే మళ్లీ అప్పులు చేయడం, రాష్ట్ర ఆదాయం వెచ్చించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. తమ తప్పిదాలు ఇతరులపై నెట్టకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలని, తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల ఫలితంగా ప్రజలు బుద్ధి చెప్పినట్లు ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. అవసరమున్న ప్రతిచోట ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా



**గంభీరావుపేట నవంబర్ 4 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అద్వార్యంలొ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కొంతమంది నాయకులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై ఆరుగాలం కష్టపడి పండించిన రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేసే విధంగా బిఆర్ యాస్ పార్టీ వారు ద్వంద వైఖరి అవలంబిస్తున్న తీరు పై హమీద్ మండిపడ్డారు, గత ప్రభుత్వ పాలనలో రైస్ మిల్లర్ల బకాయిలు రాబట్టుక పోగా మిల్లర్లకు బిఆర్ఎస్ పాలకులు రైతుల కష్టాన్ని దోచుకునే విధంగా గత ప్రభుత్వ ఏలుబడి చేసిన దుర్మార్గపు పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా పాలనకు నాంది పలికారు అని అన్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం రైతును రారాజుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ముఖ్యంగా సిరిసిల్ల నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేటి రామారావు రైస్ మిల్లర్లకు మాయ మాటలు చెప్పుతున్నారు గత ప్రభుత్వ రైతులను దోచుకునే విధానమే ఉండాలని తూకంలో గాని ధాన్యంలో గాని వసతులపట్ల గాని మరియు ఇతరాత్ర లలో రైతులను మోసాలు చేసే విధానాన్ని మిల్లర్లకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోంది, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు, అని హమీద్ అన్నారు, ఇలాంటి మోసపూరిత ఆలోచన విధానం లో కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు పాత్ర కూడా ఉందని హమీద్ మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజు గౌడ్ , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జి.రాజనర్సు కే లింగం ఏ ప్రభాకర్ జి గంగరాజు గౌడ యండి అజాం,తాజోద్దీన్ యాదుల్లా దెశెట్టి శేఖర్ నాంపల్లి లచ్చయ్య, ప్రభాకర్ మరియు పార్టీ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు జమచేయాలని ధర్నా




**జహీరాబాద్, నవంబర్ 4 (మన వార్త):** పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు వెంటనే జమచేయాలని జహీరాబాద్ పురపాలక సంఘం కాంట్రాక్టు కార్మికులు స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పిఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించినా, డబ్బుల్ని జమ చేయకుండా, అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని అన్నారు. తక్షణమే పెండింగులో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొన సాగుతుందని హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సీఐటీయు నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులున్నారు.

## విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**–గురుకులాల్లో మెస్ చార్జీల పెంపు హర్షణీయం..**




**వేములవాడ నవంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన గురుకులాల్లోని విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమని,మానాల (వేములవాడ )గిరిజన గురుకుల పాఠశాల బాలికలు విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మానాల గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) ప్రిన్సిపాల్ ప్రతిభ విద్యార్థుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బి టి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుని ఘనంగా జన్మదిన వేడుకలు




**ఇల్లంతకుంట నవంబర్: 04(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వెల్జిపూర్ గ్రామ ముద్దు బిడ్డా, యువ ఆదర్శ నాయకులు, ప్రజా సేవకులు, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొల్లారం.ప్రసన్న కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపి.టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసిన బి.టీ.ఆర్ ఫౌండేషన్ సేవాప్రాతినిధులు బండారి.రాజు,దండవేణి.రజినీకాంత్ .బొల్లం.రాంసాగర్. గజ్జల. శ్రీనివాస్, కర్లలక్ష్మన్. అంతగిరి. అనిల్,ఎల్లేంకి.శ్రీనివాస్,కంచె.మహేందర్,పయ్యావుల. నవీన్ కొలనూరు.ముత్తక్క, బోరింగు.రాంరెడ్డి,మామిడి.బాలమల్లు, బాలయ్య.మల్లయ్య దేవయ్య .మహేందర్, రాజేష్, శివ. తదితరులు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

## మాజీ సర్పంచులు ముందస్తు అరెస్ట్



**గజ్వేల్ నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం తెలంగాణ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గుడి దగ్గర తలపెట్టిన మహాధర్నాలో గజ్వేల్ మండల సర్పంచులు పాల్గొనడంతో ముందస్తు అరెస్టు చేసి గజ్వేల్ పోలీసు స్టేషన్ కి తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పెండింగ్ బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు అరెస్టు అయిన వారిలో బయ్యారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, దాతర్ పల్లి సర్పంచ్ లక్ష్మణ, అక్కారం సర్పంచ్ బాలచంద్రం, అనంతరావుపల్లి దాసరి మహేందర్, రాగట్లపల్లి పాండు, కోమటి బండ సోమశేఖర్, బంగ్లా వెంకటాపూర్ బాపిరెడ్డి, ఉన్నారు

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు



**–సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు...**
**–వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు...**
**–పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ...**
**సిద్దిపేట నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గృహ జ్యోతి పథకం పూర్తిస్థాయిలో అర్హుల అందరికీ వర్తింపజేయండి బి.ఆర్.ఎస్.వి జూపెల్లి దుర్గాప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో ఒకటైన గృహజ్యోతి జీరో కరెంట్ బిల్ పథకం అర్హులందరికీ అందేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ వినతి పత్రం అందజేశారు అనంతరం గృహ జ్యోతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కరెంటు మీటర్ ఉన్న ప్రతి ఇంటికి ఇస్తామని చెప్పారు కానీ అమలు చేసే క్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ కూడా అర్హులైన పేదలకు పథకం అందక ఆందోళన చెందిన ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారులను అడగగా వారు ఈ పథకం కి అర్హులుగా ఆన్లైన్లో చూపించట్లేదు కావున ప్రభుత్వం మరల మాకు మార్గదర్శకాలు ఇచ్చిన ఎడల సవరించుటకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు ప్రజలు అన్ని అర్హతలు ఉండి కూడా పథకం వారికి వర్తించకపోవడంతో బీదలైన మాకు పథకం వర్తిస్తే ఆర్థికంగా ఎంతో కొంత వెసులుబాటు ఉంటుందని భావించారు కావున ప్రభుత్వం పూర్తిస్థాయిలో పథకం అమలు చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి సభ్యులు కాలేరు అఖిల్ మహర్షి మైబువలి నాగూర్ వలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనం లో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



**నిజాంపేట్, నవంబర్ 4(మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ లో యాదవులు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం కూడా యాదవుల సదర్ సమ్మేళనాన్ని గుర్తించలేదు అన్నారు. అదేవిధంగా సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఆవుల సురేష్ యాదవ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుంచి నిజాంపేట్ లో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఎన్ ఎం సి డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్సారెడ్డి భూపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శంబిపూర్ కృష్ణ, కోలన్ రాజశేఖర్ రెడ్డి,ఆనబోయిని రాజశేఖర్ యాదవ్, లీడర్ నరసింహ రెడ్డి, కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ,జగన్ యాదవ్, జగదీష్ యాదవ్, %ం% కుమార్ యాదవ్ సోదరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఏమి సాధించాలన్నా విద్యార్థి దశ చాలా కీలకం




**–మహిళలు ఎన్నో రంగాలలో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారు....**
**–ఏ సమస్య ఉన్నా టీచర్ల కాని, షీటీమ్ బృందానికి తెలియపరచాలి..**
**–విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలి..**
**–మనిషి మనుగడకు క్రమశిక్షణ చాలా ముఖ్యం..**
**గజ్వేల్ నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థినిలకు బాలికలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సోషల్ మీడియా సెల్ ఫోన్ మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం బాలికల మరియు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారులితదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మరియు కాలేజ్ ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు, గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి,

## దాతల కోసం ఎదురుచూస్తున్న ఇంద్ర నగర్ కాలనీఅంగన్ వాడి కేంద్రం




**నవంబర్ 4 మన వార్త ప్రతినిధి**
ఎంతోమంది లీడర్లు ఉన్నారు ఎంతోమంది నాయకులు ఉన్నారు. అంగన్వాడీని కొంచెం పట్టించుకోవాలని కోరుతున్న చిన్నారుల తల్లిదండ్రులుకల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 చివరలో ఉన్న అంగన్వాడి కేంద్రం లో కనీస అవసరాలు లేవు. 10 నుండి 15 మంది వరకు చిన్నారులు అంగన్వాడి కేంద్రానికి వస్తారు. కరెంటు సౌకర్యం లేదు. చిన్నారులకు కనీసం చిన్న ఫ్యాన్ కూడా లేదు. అంగన్వాడి మేడం లకు కుర్చీలు లేవు. ఈ విషయాన్ని అధికారులునాయకులు. దాతలు. ఎవరైనా ఈ విషయాన్ని పట్టించుకోవాలని ఈ చిన్న పార్టీ సౌకర్యాలు అంగన్వాడి కేంద్రానికి కల్పించాలని కోరడం జరిగింది.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి




**గంభీరావుపేట నవంబర్ 4 మన వార్త ప్రతినిధి**
**–గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి..**
**–గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్...**
వార్షిక తనిఖీల్లో భాగంగా గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఐపిఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శివకుమార్ సిబ్బంది ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా ఎస్సీల వర్గీకరణ కొరకు మాదిగలు ఉద్యమించాలి

**–ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు..**




**హన్మకొండ నవంబర్4(మనవార్త|ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలందరు ఎస్సీ ల వర్గీకరణ కొరకు ఉద్యమించాలని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు వద్ద గల కే ఎల్ ఎన్ కన్వెన్షన్ లో మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖాసీం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన చంద్ర చూడ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 1 తేదీన వచ్చినటువంటి జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సంపత్, కంభంపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే లు కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీ చైర్మన్ సుదీర్ బాబు, బిఆర్ఎస్ నాయకులు సంగాల విక్టరీ బాబు, ముత్తయ్య, భరత్ భూషణ్, దేవరకొండ అనిల్,ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతి మాదిగ, పుట్ట రవి మాదిగ,రాష్ట్ర అధ్యక్షులు నరేష్, ఎంఆర్ పిఎస్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎంఆర్ పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలి

**–జడ్పీ సీఈఓ విద్యాలత..**



**హసన్ పర్తి నవంబర్ 4(మనవార్త|ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత అన్నారు.హసన్ పర్తి మండల కేంద్రంలోని హై స్కూల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా సీఈఓ విద్యాలత మాట్లాడుతూ గ్రామంలోని సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల రంగాలలో సర్వే పకడ్బందిగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ కర్ణాకర్ రెడ్డి, మండల ప్రణాళిక, ఎంపీసీఓ రోజా,ఇజిఎస్ ఏపీవో విజయలక్ష్మి,సెర్ప్ ఏపీఎం ప్రభాకర్,ఏఈ లు శ్రీనివాస్, కిషోర్, టీచర్స్,ఏనిమేటర్స్, సూపర్ వైజర్స్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దాచారం గ్రామానికి చెందిన యశశ్విని ఇండిగో ఎయిర్ లైన్ పైలెట్ సెలెక్ట్



**గజ్వేల్ నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన, వేముల వసుంధర మురళి దంపతులకు కూతురు, యశశ్విని. ఇండిగో ఎయిర్ లైన్ పైలెట్ సెలెక్ట్ కావడంతో,తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తన "కల" పైలట్ కావడం..అన్నది..తన చిన్నప్పటి నుండి ఎంత కష్టమైన ట్రెయినింగ్ అయినా కూడా నేర్చుకుని ఈ రోజు సెలెక్ట్ అవ్వడంతో మాకు సంతోషంగా ఉందన్నారు.శంషాబాద్ వర్ధమాన కాలేజ్ ఇంజనీరింగ్ మెకానికల్ పూర్తిచేసి పూణేలో డిప్లమా చేస్తూ పైలెట్ మూడు సంవత్సరాలుగా శిక్షణ పొందు ఈరోజు ఇండిగో ఎయిర్ లైన్ పైలెట్ సెలెక్ట్ అవ్వడం .

## కుల మార్పిడి చేస్తే అధికారులపై క్రిమినల్ కేసులు పెడతాం



**మహమ్మదాబాద్ .నవంబర్ 4. (మన వార్త ప్రతినిధి )**
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మదారి కుర్వ ఎస్సీ కులస్థులు స్థానిక ఎం ఆర్ ఓ కార్యాలయంలో తిరుపతయ్య కు వినతీ పత్రం తోపాటు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం కీ పంపించిన ప్రతులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ కూడా పత్రులు అందజేసి 1950 రాజ్యాంగంలోని రాజపత్రంలో కూడా గుర్తించబడినప్పటికి ఇప్పటివరకు కులధ్రువీకరణ పత్రాలు పొందని ఏకైక కులము మదారి మదాసికురువ కులము తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా తీసుకున్న కుల గణన కార్యక్రమం లో కుర్వ. మదారి మదసి కుర్వ కులస్తులను ఇతర కులాల్లో చేరిస్తే అట్టి ఉద్యోగిపై చట్టపరంగా సెక్షన్ 167.169.ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని మదారి కుర్వ సంగం నాయకులు కృష్ణ అన్నారు ఈ కార్యక్రమం లోమదారి కుర్వ కులస్థులు బేడి గోపాల్. రాములు. తిరుపతయ్య. శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## వినోద్ కుమార్ ప్రెస్ మీట్ లో ఎక్కడ కూడా బండి సంజయ్ ని విమర్శించలేదు...

**గంభీరావుపేట నవంబర్ 4 మన వార్త ప్రతినిధి**



ప్రజాస్వామ్య పద్ధతిలో సూచన చేశారు.గతంలో వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధి కోసం నేషనల్ హైవే లను ప్రతిపాదించడం జరిగింది.. అందులో బాగంగానే దుద్దెడ,సిద్దిపేట సిరిసిల్ల,వేములవాడ చందుర్తి, కోరుట్ల, వరకు నేషనల్ హైవే కావాలని అనేక సందర్భాలలో కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసి 1100 కోట్లతో మంజూరు చేయించడం జరిగింది.ఈ నేషనల్ హైవే సిరిసిల్ల వరకే ఇవ్వడం జరిగింది ఇప్పుడు ఎంపీగా ఉన్న బండి సంజయ్ నేషనల్ హైవే కి సంబంధించిన ఫైలు నేషనల్ హైవే ఆఫీస్ లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోరుట్ల వరకు కావాలని ప్రతిపాదన చేయడం జరిగింది.దీనిని బండి సంజయ్ వెంటపడి మంజూరు చేయించాలని ఈ ప్రాంత ఎంపీ బండి సంజయ్ కాబట్టి వారిని మర్యాదపూర్వకంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం జరిగింది.బండి సంజయ్ ని వినోద్ కుమార్ విమర్శించారని ప్రెస్ మీట్ లు పెట్టడం ఫేస్బుక్లో వాట్సాప్ లో పెట్టుకోవడం పూర్తి వీడియో చూసి మాట్లాడితే బాగుంటుందని కోరడం జరిగింది.ప్రజలు అంతా గ్రహిస్తున్నారని తగిన సమయంలో చెప్తారని వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి హెచ్చరించారు.

## మహా అన్నప్రసాదహో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**హనుమకొండ జిల్లాబీ నడికూడ నవంబర్4(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్ )**
పరకాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందుహా కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకొని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాద కార్యక్రమమాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.మొదటగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు వారు తెలిపారు.అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు.అన్నప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆయల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మరియు పరకాల, నడికూడ మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తాం



**–మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి...**

**ఇల్లంతకుంట నవంబర్: 04( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ,కొనుగోలు చేస్తామని. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తూకం ప్రక్రియను దగ్గరుండి ఆయన పరిశీలించారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని కొనుగోలు కేంద్రాలలో పోసిన ప్రతిదాన్యం గింజను, ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నాయకులు అవాస్తవాలను ప్రజలకు చేరవేస్తున్నారని, అదంతా రైతులు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ ,డైరెక్టర్లు తాట్ల వీరేశం, మచ్చ రాజేశం, కొమ్ము నరసింహ, ఐ రెడ్డి సురేందర్ రెడ్డి ,సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతన్న నడ్డివిరిచి గాల్లో విహరిస్తున్న మోసకారి కాంగ్రెస్



**–నాడు గింజగింజకు కేసీఆర్ హామీ..**
**– నేడు గడియగడియ గండమే...**
**నవంబర్ 4 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణలో వరి పంటకు, పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొంటే 500 బోనస్ – అసలు కొనకుంటే అంతా భోగస్..రుణమాఫీ లేదు – రైతు బంధు లేదు – రైతు భీమా లేదు – చివరకు పంట కొనుగోళ్లు లేవు అసలేమీ లేవు ఈ అసమర్థపు సన్నాసి పాలనలో అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యారంటీలు మర్చిపోయి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతుందని అనురాధపత్య నాయక్వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో మాడుగుల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలయ్య గౌడ్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, మున్సిపాలిటీ కార్యదర్శి వద్దేమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్,గణేష్,మద్దూరి ఆనంద్, మహేష్ నేత, గణేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం :మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి



**నవంబర్ 4 మన వార్త ప్రతినిధి**
కర్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలో పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ... ఇప్పటివరకు అనేక కార్యక్రమాలు చేపట్టిన మా ట్రస్టు ఇకపై తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దత్తత తీసుకొని వాళ్ల చదువు చదివించే బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు లేని ఆడపిల్లల పెళ్లి చేసే బాధ్యతను ట్రస్టు తీసుకుంటున్నాను అన్నారు. దానికి తోడు ఆడపిల్ల వివాహానికి తులం బంగారం పెట్టే బాధ్యతను ట్రస్టు తీసుకుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి రజనీ సాయి చంద్ రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి ఎద్మ సత్యం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి విజితా రెడ్డి మాజీ జెడ్పిటిసి వెల్దండ అనురాధ పత్య నాయక్ మాజీ జెడ్పిటిసి ఆమనగల్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జమ్మికుంట, నవంబర్ 04( మన వార్త ప్రతినిధి సంపత్ ):**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కార్యదర్శి,మున్సిపల్ చైర్మన్, మార్కెట్ సిబ్బందితో కలిసి సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించి మద్దతుధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ .2320, బీ గ్రేడ్ కు రూ .2,300 మద్దతు ధరతో పాటు 500 బోనస్ పొందాలని సూచించారు. ఇంటి వద్దనే ధాన్యం ఆరబెట్టుకొని తేవాలన్నారు. యార్డులో ఆరబెట్టడం వల్ల మిగితా రైతులకు విక్రయించుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. కోతలు వదించకుండా వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులలో దిగుమతి చేసుకొవాలని మల్లర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, సీఈవో రవీందర్, డైరెక్టర్లు తిరుపతిరావు,రాధిక,రాజయ్య, తిరుపతి,శ్రీలత,రాజశేఖర్, కుమార్,సమ్మయ్య,బక్కయ్య, లింగారావు,రమాదేవి సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం..



**జమ్మికుంట, నవంబర్ 04(మన వార్త ప్రతినిధి ):**
శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు - కరీంనగర్ జిల్లా యువ విభాగం వారి అధ్వర్యంలో వాగొడ్డు రామన్నపల్లె గ్రామంలో గ్రామ సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తదనంతరం బాలవికాస్ తరగతులు నిర్వహించి వారికి స్వీట్స్ పంపిణీ చేశారు. నారాయణ సేవ పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్యము మంచి అలవాట్లు పై అవగాహన కల్పించారు. అమృత కలశాల పంపిణీ మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు పి. లింగమూర్తి, జమ్మికుంట సమితి కన్వీనర్ మరియు డాక్టర్ సత్యం సావిత్రి, డాక్టర్ ముక్క శరత్,డాక్టర్ అయితే సాయి లక్ష్మి , జిల్లా యువ సమన్వయకర్తలు,పురుషులు, మహిళలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## తరలిస్తే తనువు చాలిస్తాం...




**-కూరగాయల విక్రయదారులు ఆందోళన...**
**-ఆగం పక్షులను చేశారు...**
**జమ్మికుంట, నవంబర్ 04( మన వార్త ప్రతినిధి):**
నూతన కూరగాయల మార్కెట్ లో కూరగాయలను అమ్ముకోవాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా సమీపంలోని పాత కూరగాయల మార్కెట్ లో కూరగాయలు అమ్ముకుంటున్నవిక్రయదారులను మున్సిపల్ సిబ్బంది తరలించడానికి ప్రయత్నించారు. దీనితో కూరగాయల విక్రయ దారులు ఆందోళనకు దిగారు. ఆందోళనతో మున్సిపల్ సిబ్బంది వెనుదిరిగి వెళ్ళిపోయారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ హయాంలో జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో అన్ని సౌకర్యాలతో అదునాథనంగా ఒక కోటి 40 లక్షల రూపాయలతో నూతన కూరగాయల మార్కెట్ ను నిర్మించింది. అందులో విక్రయ దారులు లేక మార్కెట్ కు ఆదరణ తగ్గుతుందని నూతన కూరగాయల మార్కెట్ లో కూరగాయలను అమ్ముకోవాలని జమ్మికుంట పట్టణం లోని గాంధీ చౌరస్తా సమీపంలోని పాత కూరగాయల మార్కెట్ లో కూరగాయలు అమ్ముకుంటున్నవిక్రయదారులను మున్సిపల్ సిబ్బంది తరలించడానికి ప్రయత్నించగా, కూరగాయల విక్రయ దారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కూరగాయల విక్రయ దారులు మాట్లాడుతూ గత యాభై ఏళ్లు గా కూరగాయల విక్రయాలు కొనసాగుతున్న పాత కూరగాయల మార్కెట్ లో శిథిలావస్థకు చేరిన గదులతో పాటు చెక్కు చెదరని రేకుల షెడ్ల ను,( సులబ్ కాంప్లెక్స్) మరుగు దొడ్ల ను అర్థరాత్రి కూల్చివేసి మా బతుకులను రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మార్కెట్ కు తరలించారు. విక్రయిదారులు నూతన కూరగాయల మార్కెట్లో విక్రయాలు జరగటం లేదని, మేము పాత కూరగాయల మార్కెట్ లో విక్రయాలు కొనసాగిస్తామని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇన్చార్జి ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకెళ్లగా,ఈ విషయాన్ని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో సైతం ప్రవేశపెట్టగా కౌన్సిలర్లు ఆమోదించారు. దీంతో ఇంచార్జి ప్రణవ్ బాబు,మంత్రి పొన్నం ఆదేశాల మేరకు పాత కూరగాయలు మార్కెట్ లో వికార్యలు ప్రారంభించారని తెలిపారు. మళ్లీ కమిషనర్ ఆదేశాలంటూ మున్సిపల్ సిబ్బంది నూతన కూరగాయల మార్కెట్ కు వెళ్లాలని దౌర్జయం చేస్తున్నారని ఆరోపించారు. సజావుగా జరిగే పాత కూరగాయల మార్కెట్ ను కూల్చివేసి మా జీవితాలను ఆగం పక్షులను చేశారని ఆవేద వ్యక్తి చేశారు. మా ప్రాణాలైనా అపిస్తము కానీ మేము వెళ్ళమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన కూరగాయల మార్కెట్ లో కొనుగోళ్లు జరగక అప్పుల పాలవుతూన్నామని గోడు వెళ్లబోసుకున్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**-జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి,**
**వేములవాడ, నవంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలోఈఓ కె వినోద్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తో కలసి జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు, ఈ నేపథ్యంలో శ్రీమతి లత బృందం వారిచే భక్తి విభావరి గానం నిర్వహించారు. సామూహిక కార్తీక దీపోత్సవంరాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సా? 6:00 గం.ఎల నుండి రాత్రి? 8:00 గం?ల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానాచారి అప్పాల భీమాశంకర్ ,ఏ ఈ ఓ గజ్వేల్లి రమేష్ బాబు,ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర...



**-తెలంగాణ ఉద్యమకారుడు ఆహార భద్రత కమీషన్ సభ్యులు శ్రీ వోరగంటి ఆనంద్..**
**ఇల్లంతకుంట నవంబరు: 04(మన వార్త ప్రతినిధి బోంగోని రాజు)** మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి శంకర పట్నం, మానకొండూర్. తిమ్మాపూర్ .గన్నేరువరం. ఇల్లంతకుంట .బెజ్జంకి మండలం మండలాలకు సంబంధించిన ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఉద్యమకారుడు వోరగంటి ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 27.28 న జరిగే ఉద్యమకారుల మహా పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు ఈ మహా పాదయాత్రలో పాల్గొనడం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ మహా పాదయాత్ర రెండు రోజులు కొనసాగుతుంది ఈ యాత్రకు నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమకారులు రాబోతున్నారు కాబట్టి పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యమ కారునిపైన ఉన్నదని తెలిపారు. కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు జోగి రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వం వారి హామీలను కూడా అమలు చేయాలని కోరారు కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం ఉద్యమకారుల పక్షాన కొట్లాడుతుందని చెప్పారు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం ప్రతిబింబించే ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా నియోజకవర్గ ఉద్యమకారులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న మున్నక్క మున్ని శరత్ నియోజకవర్గం మండల అధ్యక్షులు చంద్రారెడ్డి గడ్డం సంపత్,దేవనూరి సంజీవ్, భూమ సదానంద,బట్టి చంద్రమౌళి,బాపురెడ్డి, మాధవరెడ్డి, మలయాళ తిరుపతి,సత్యనారాయణ నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీక మాసా ఉసిరిక భోజనాలు



**జమ్మికుంట, నవంబర్4( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా భక్తుల ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ఈ కార్తీక మాసం విశిష్టత ఎంతో ప్రాముఖ్యమైనదని, ఉసిరి వృక్షం పైన సమస్త కోటి దేవతామూర్తులు కొలువై ఉంటారని అన్నారు. ఈ కార్తీకమాసంలో ఉసిరిక భోజనాలు చేయడం ఎంతో శ్రేష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. భక్తుల ఆధ్వర్యంలో ఉసిరిక భోజనాలు నిర్వహించారు.

## రైతు వేతిరేకి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..



**జమ్మికుంట, నవంబర్ 04( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని, రైతు వెతిరేకి ప్రభుత్వం అని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎం ఎస్ పి (మినిమం సపోర్ట్ ప్రైస్) ధరకు రూ 500 బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి ధాన్యాన్నికి మాత్రమే 500 బోనస్ ఇస్తామని, దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పటికే వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమేనని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి, గన్ని సంచులు, సుతిలు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, కోరే రవీందర్, పల్లపు రవి, మేక సుధాకర్ రెడ్డి, ఇటికాల స్వరూప, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, రామస్వామి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, యాంసాని సమ్మయ్య , సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సంగెం లక్ష్మీబాయి విగ్రహ ఏర్పాటుకు రాజకీయాల అతీతంగా సహకరించాలి

**- ఏనుగు సుదర్శన్ రెడ్డి...**
**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి,భాస్కర్ చారి,నవంబర్4,మనవార్త, ఘట్కేసర్..**



ఘట్కేసర్ మండలంలోని చౌదరిగూడ గ్రామంలో బాలు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎంపి ఈటెల రాజేందర్, వైయస్సార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ మాట్లాడుతూ చరిత్ర మరిచిన స్వాతంత్రోద్యమ ఉక్కు పిడికిలి,మట్టిలో మాణిక్యం యాదవ సోదరి,ఘట్కేసర్ ప్రాంత ఆడబిడ్డ సంగెం లక్ష్మీబాయి. ఘట్కేసర్ లాంటి మారుమూల ప్రాంతంలో జన్మించి దేశ స్వతంత్ర ఉద్యమంలో సైమన్ కమిషన్ లాంటి కీలక ఘట్టాలలో తెగులు చూపి పోరాడిన వీరవనిత సంగెం లక్ష్మీబాయి. స్వాతంత్రానంతరం రాష్ట్ర సహాయ మంత్రిగా మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా పనిచేసిన ఘట్కేసర్ ప్రాంతవాసి యాదవ సోదరుల ఆడబిడ్డ సంగం లక్ష్మీబాయిని చరిత్ర మర్చిన మట్టిలో మాణిక్యం. ఈ ప్రాంతం నుండి శిఖరానికి ఎదిగిన యాదవ సోదరి ప్రాముఖ్యతను నేటి తరానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సేవలను భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ఘట్కేసర్ ప్రాంతంలో విగ్రహా ఏర్పాటుకు మనమందరం కృషి చేద్దాం. సుదర్శన్ రెడ్డి వినతికి తక్షణమే స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.